# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 112 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం 16, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఫిలిప్పీన్స్‌లో మెడికో అనుమానాస్పద మృతి

### సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన స్నిగ్ధగా గుర్తింపు



హైదరాబాద్,నవంబర్15(నమస్తే ఉదయం): విదేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన మరో తెలుగు విద్యార్థి చని పోవడం కలకలం రేపుతోంది. ఫిలి ప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చదువుకుంటున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన చింత స్నిగ్ధ అమనునాస్పద స్థితిలో మృతి చెందారు. అయితే పుట్టినరోజు నాడే స్నిగ్ధ చని పోవడంతో ఆమె మృతిపై కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌రు మండలంలోని ఇంద్రేశం గ్రామానికి చెందిన చింత స్నిగ్ధ ఫిలి ప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చేస్తున్నారు. మనీలాలోని పెర్పెక్చువల్ హెల్త్ యూనివర్సిటీలో మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఆమె పుట్టినరోజున విష్ చేద్దామని ఫ్రెండ్స్ ఆమె గదికి వెళ్లారు. కానీ అప్పటికే స్నగ్ధ అనుమానాస్పద స్థితిలో చనిపోయి కనిపించారు. తమ కూతురు చనిపోయిందని తెల్లవారు జామున 3 గంటల సమయంలో సమాచారం రావడంతో విద్యార్థిని స్నిగ్ధ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమె తండ్రి చింత అమృతరావు మెదక్ పట్టణం విద్యుత్ శాఖలో డీఈగా విధులు నిర్వహిస్తున్నారు.



## కోటి దీపోత్సవం కార్యక్రమంతో

# రాష్ట్రానికి ఎంతో మేలు

- ప్రతీ ఏటా కార్యక్రమం నిర్వహించడం ఒక గొప్ప యజ్ఞం
- కోటిదీపోత్సవం స్ఫూర్తితో అన్ని దేవాలయాల్లో దీపోత్సవాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్టీవీ, భక్తి టీవీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్టీఆర్ గ్రౌండ్ లో నిర్వహిస్తోన్న కోటిదీపోత్సవం కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు
- కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు

హైదరాబాద్,(నమస్తే ఉదయం): 12 ఏళ్ల క్రితం లక్ష దీపాలతో మొదలు పెట్టిన ఈ కార్యక్రమం కోటి దీపోత్సవంతో 13 వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. సమాజ మంతా సుఖ శాంతులతో వర్ధిల్లాలని భక్తి టీవీ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం సంతోషం. కార్తీకమాసం వచ్చిందంటే శివయ్య భక్తులు మన రాష్ట్రం వైపు.. హైదరాబాద్ వైపు చూసేలా ఒక అద్భుతమైన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం.

కార్తీక మాసంలో ఒక్క దీపాన్ని వెలిగించినా మనకు మేలు జరుగుతుందంటారు. అలాంటిది.. భక్తి టీవీ నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కార్యక్రమంతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని నమ్ముతున్నా.

మిగతా.. 2లో



## బీఆర్ఎస్ కార్యకర్తలపై

# కక్షసాధింపు

- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుసుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్

సంగారెడ్డి, నవంబర్ 15 (నమస్తే ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడు తున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో

మిగతా.. 2లో

- తెలుగు రాష్ట్రాల్లో భక్తులతో కళకళ లాడుతున్న ఆలయాలు
- భక్తుల రాకతో ఆలయాలు కిటకిట
- వేకవ జాము నుంచే నదీ స్నానాలు
- దీపాలు వెలగించి మొక్కులు తీర్చుకున్న మహిళలు



## ఆలయాలకు

# కార్తీక పౌర్ణమి శోభ

- తెలుగు రాష్ట్రాల్లో భక్తులతో కళకళలాడుతున్న ఆలయాలు
- భక్తుల రాకతో ఆలయాలు కిటకిట
- వేకవ జామునుంచే నదీ స్నానాలు
- దీపాలు వెలగించి మొక్కులు తీర్చుకున్న మహిళలు

హైదరాబాద్, నవంబర్ 15(నమస్తే ఉదయం): అసలే కార్తీకమాసంలో వచ్చే పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమి రానే వచ్చింది. దీనితో ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఎక్కడ చూసినా ఓంకార నాదం వినిపిస్తోంది. అందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. అలాగే కార్తీక పౌర్ణమి శోభ కనిపిస్తోంది. వేకువజామున నుంచే పవిత్ర నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. నదిలో కార్తీక దీపాలు వదిలి భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమలకు కూడా భారీగా భక్తులు చేరుకుంటున్నారు. తిరుమల మాడవీధులు గోవిందా నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. ఎటు చూసినా భక్తజనసందోహం తిరువీధులలో కనిపిస్తోంది. అలిపిరి నుండి గల కాలినడక దారి భక్తులతో నిండుగా కనిపిస్తోంది. శ్రీ శ్రీనివాసా శరణు.. శరణు అంటూ భక్తులు కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనం కోసం బారులు తీరుతున్నారు. దీనితో భక్తుల సేవలో తరించే టీటీడీ, ఎటువంటి అసౌకర్యం కలుగకుండా.. అన్ని చర్యలు చేపట్టింది.ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతుందని

మిగతా.. 2లో



## ఆదివాసీ మహిళ ముర్మును

# రాష్ట్రపతిని చేశాం

- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్మదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

పట్నా,నవంబర్15(నమస్తే ఉదయం): దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ

మిగతా.. 2లో




## సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తే

# కఠిన చర్యలు

- సొంత ప్రయోజనాల కోసం కొందరు తప్పుడు ప్రచారాలు
- ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి
- విధుల్లో 87వేల ఎన్యుమరేటర్లు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, నవంబర్ 15 (నమస్తే ఉదయం): కొందరు కావాలనే వారి ప్రయోజనాల కోసం సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలా చేస్తే

మిగతా.. 2లో




## దేశం అభివృద్ధి చెందాలంటే

# 'కృషి' చేయాల్సిందే..

- ఇన్ఫోసిస్ అధినేత ఎన్ఆర్ నారాయణ మూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 15(నమస్తే ఉదయం): యువత వారానికి 70 గంటలు పని చేయాలని తాను చేసిన ప్రకటనను ఐటీ రంగ ప్రముఖుడు, ఇన్ఫోసిస్ సహ వ్యవవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి మరోసారి సమర్థించారు. కృషి మాత్రమే భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందన్నారు. సీఎన్‌బీసీ గ్లోబల్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ఈ వారానికి 70 గంటల పని గురించి మరోసారి ప్రస్తావించారు.

మిగతా.. 2లో



## డిసెంబర్ 21న

# జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

- దేశ రాజధాని ఢిల్లీలో కౌన్సిల్ భేటీ
- 2025-26 బడ్జెట్‌పై చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, నవంబర్ 15(నమస్తే ఉదయం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే సిఫార్సులను ఆర్థికమంత్రిశాఖ స్వీకరించనుంది.

మిగతా.. 2లో

## తిట్ల పురాణంతో తెలంగాణ

# పరువు తీస్తున్నారు

- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
- కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం
- కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బిజెపి నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,(నమస్తే ఉదయం): మాజీ సిఎం కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే

మిగతా.. 2లో

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజానికి

# వ్యతిరేకం కాదు

- సుప్రీంకోర్టు కంటే మించి వక్ఫ్ బోర్డుకు ఎక్కువ అధికారాలు
- ప్రజాస్వామ్య దేశంలో అత్యుత్తమైన వ్యవస్థ సుప్రీంకోర్టు
- ముస్లిం దేశాల్లో కూడా ఈ యాక్టు ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది
- ఔరంగజేబు మాదిరిగా దాడి చేసి భూములు ఆక్రమిస్తున్నరు
- ఈ యాక్టులో ముస్లిం మహిళలకు కూడా హక్కు కల్పించిన్రు
- రాజీవ్ గాంధీ ఛారిటబుల్ ట్రస్టు బోర్డులో ఒక్కరు కూడా బీసీలు, దళితులు లేరు
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంటులో పాస్ అవుతుంది
- చేవెళ్ల బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 15(నమస్తే ఉదయం): ప్రజాస్వామ్య దేశంలో అత్యుత్తమైన వ్యవస్థ సుప్రీం కోర్టు. ఎవ్వరైనా సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాల్సిందే. కానీ, మన దేశంలో కొంతమంది నాయకులు చేతిలో రాజ్యాంగం పుస్తకం పుట్టుకుని మరీ ప్రజలను మోసం చేస్తున్నారు.

మిగతా.. 2లో

## భూములు లేని నిరుపేదలను

# రెచ్చగొట్టారు..!

- బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
- ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం



భైంసా, (నమస్తే ఉదయం): నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించినప్రతీగింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా

మిగతా.. 2లో



## కాంగ్రెస్‌లో చేరేందుకు

# రెడీగా ఎమ్మెల్యేలు

- త్వరలో బీఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,నవంబర్15(నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఇక శని వారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ

మిగతా.. 2లో



హసన్ నగర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

# సమగ్ర కుటుంబ సర్వేకు అపూర్వ స్పందన

**రాజేంద్రనగర్, నవంబరు15(నమస్తే ఉదయం):** సమగ్ర కుటుంబ సర్వే కు రాజేంద్రనగర్ సర్కిల్ లో అనూహ్య స్పందన లభిస్తుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ అన్నారు. హసన్ నగర్ లో శుక్రవారం జరిగిన సమగ్ర కుంటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్ లో 85వేల నివాస సముదాయాలు ఉండగా, ఇప్పటి వరకు 20వేల కుటుంబాలకు చెందిన వారి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సేకరించడం జరిగిందన్నారు. అందుకోసం రాజేంద్రనగర్ సర్కిల్ లోని ఐదు డివిజన్లలో 640మంది ఎన్యుమరేటర్లు పనులు చేస్తున్నారన్నారు. ప్రజలు ఎన్యుమరేటర్లకు పూరి వివరాలు అందజేయాలన్నారు.

# కాంగ్రెస్‌తోనే మహిళలకు అభ్యున్నతి

### గద్వాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

### బీరెల్లీ గ్రామంలో మహిళా సభ్యత్వ నమోదు.

**గద్వాల, నవంబర్ 15(నమస్తే ఉదయం):**
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళలకు అభ్యున్నతి లభిస్తుందని గద్వాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోన్ పాడ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం
గద్వాల మండల పరిధిలోని బీరెల్లి గ్రామంలో అఖిలభారత మహిళా కాంగ్రెస్ సభ్యత కార్యక్రమాన్ని మొబైల్ యాప్ ద్వారా మహిళలు నమోదు కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత



కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం స్వీకరించిన మహిళతో
గద్వాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయటంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళా సభ్యత్వం, మహిళలను రాజకీయ ఆర్థిక, విద్యాసామాజికపరంగా ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీరెల్లీ గ్రామ మాజీ సర్పంచ్ జయన్న, రవీంద్రర్ రెడ్డి, దేవన్న,తిమ్మన్న,బోయ వెంకటేష్, ఏపోన్,మోహన్,మద్దెలబండ వెంకటేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




శాంతా బయోటెక్ ఎండి వరప్రసాద్ రెడ్డి నుండి సర్టిఫికెట్ అందుకున్న విద్యార్థి

# ప్రతిభ చాటిన శివరాంపల్లి జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు

### - విజేతలకు బహుమతులు

**రాజేంద్రనగర్, నవంబరు15 (నమస్తే ఉదయం):**
బాలల దినోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు

బహుమతులు లభించాయి. పాటల పోటీలలో 8వ తరగతి కి చెం దిన ఎన్.నరేశ్, చిత్రలేఖనంలో డి.విగ్నేష్, కథల పోటీలలో జి.యశ్వితలు బహుమతులు గెలుచుకున్నారు.

# వరి సాగులో తెలంగాణ అగ్రస్థానం

### 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే ఉదయం):** వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.





ఆలయం ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు, ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్న భక్తులు , స్వామివారికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

### శంభో శంకర హర హర మహాదేవ నినాదాలతో

# మారుమోగిన సిద్దుల గుట్ట

### ఆలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు - స్వామివారికి అభిషేకాలు

**శంషాబాద్, నవంబర్ 15( నమస్తే ఉదయం):**
హిందువులు అత్యంత పవిత్రంగా భావించే కార్తీక పౌర్ణమి సందర్భంగా శంషాబాద్‌లోని వెండికొండ సిద్దేశ్వర ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున వెండికొండ సిద్దేశ్వర ఆలయం సత్యనారాయణ స్వామి వ్రతాలతో పులకించిపోయింది.

వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రామశర్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు దేవాలయానికి తరలివచ్చారు.

వెండికొండ సిద్దేశ్వర స్వామికి భక్తులు పంచ తీర్థాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పూజలు నిర్వహించారు.

శంషాబాద్‌తోపాటు హైదరాబాద్ సికింద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. శుక్రవారం ఉదయం నుండి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించే భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

### రైతుల పేరు మీద రావాల్సిన భూ నష్టపరిహారాన్ని

# కాజేస్తున్న అక్రమార్కులపై విచారణ జరపాలి

**గద్వాల టౌన్, నవంబర్ 15 (నమస్తే ఉదయం):**
జిల్లాలో రిజర్వాయర్ల కింద భూమిని కోల్పోయిన భూ నిర్వాసితుల పేరు మీద మరొకరు నష్టపరిహారాన్ని పొందారని, కొంతమంది డబుల్ క్లెయిమ్ చేయడం అలాగే ముంపు గ్రామాల కింద సంబంధం లేని వారు గుడిసెలు వేసుకొని ప్రభుత్వం నుంచి క్లెయిమ్ పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

గత కొన్ని రోజుల క్రితం నెట్టెంపాడు రిజర్వాయర్ మరియు జూరాల హైడల్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితుల పేరిట దాదాపు మూడు కోట్లకు పైగా న్యాయ స్థానంలో పనిచేస్తున్నటువంటి సూపరింటెండెంట్ అక్రమంగా కాజేశారని ఆరోపించారు. ఈ విషయం జిల్లా న్యాయాధికారికి తెలియడంతో హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి కేసు నమోదు చేయించడంతో వాస్తవాలు బయటికి వచ్చాయని ఈ సందర్భంగా జిల్లా న్యాయధికారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా చాలా రిజర్వాయర్ల కింద భూమి కోల్పోయిన నిర్వాసితుల నష్టపరిహారాన్ని కొంత మంది నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాజేశారని అలాగే ముంపునకు గురైన గ్రామాల్లో సంబంధం లేని




మీడియాతో మాట్లాడుతున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్

వ్యక్తులు కూడా ఆ గ్రామాల్లో గుడిసెలు వేసి నష్టపరిహారాన్ని పొందారని ఇట్లాంటి వారిపై మరియు సహకరించిన అధికారులపై విచారణ జరిపి రికవరీ చేయడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా వీరిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ రకమైన అక్రమాలకు పాల్పడిన వారిపై వాస్తవాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా భవిష్యత్తులో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యచరణ చేపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న,శ్రీనివాస్ యాదవ్,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు నాయుడు,గోపాల్,మీసాల కిష్టన్న,వీరేష్, హనుమంతు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వర స్వామీని దర్శించుకున్న అత్తాపూర్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్‌లు

**రాజేంద్రనగర్, నవంబరు15(నమస్తే ఉదయం):** శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని శంషాబాద్ మండలం లోని సిద్దుల గుట్టలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామీ దేవాలయాన్ని అత్తాపూర్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్ దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా దీ పాలు వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి రోజున దీపాలు వెలిగిస్తే ఎన్నో జన్మల పుణ్యం లబిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. శివ పార్వతులకు ఎంతో ప్రత్యేకమైన మాసం కార్తీక మాసం అని గుర్తు చేశారు. ఈ మాసంలో శివుని దర్శించుకుంటే మంచిదన్నారు. ఈ పూజా కార్యక్రమంలో సులిగె దేవేందర్, లావణ్య దంపతులు. పాల్గొన్నారు.



దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న సంగీత



# నేడు రాజేంద్రనగర్, శివరాంపల్లి, హిమాయత్ సాగర్, శంషాబాద్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రాజేంద్రనగర్, నవంబర్ 15(నమస్తే ఉదయం):** ఉప్పర్ పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆర్టిఏ ఆఫీస్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్నాయి చెట్ల కొమ్మలను తొలగించడానికి తరఫరాలో అంతరాయం ఉంటుందని రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన ఉప్పరపల్లి పాత ఆర్టిఏ ఆఫీస్ ప్రాంతం, రెడ్డి బస్తి, ఎల్లమ్మ గుడి, ఉప్పరపల్లి కోర్టు ప్రాంతం, పి ఎల్ ఆర్ లగ్జరీ హోమ్స్ ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

### హిమాయత్ సాగర్ సెక్షన్‌లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మిలిటరీ–2 విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో సన్ సిటీ ప్రధాన రహదారి, పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్స్, మ్యాప్ల్ టౌన్, విశ్వాస్ టౌన్, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో హిమగిరి నగర్, గండం గూడ, వెస్ట్ ఎండ్ కాలనీ, శాంతినగర్, లక్ష్మీ నగర్, హైదర్ షాకోట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ బి అమర్ సింగ్ తెలిపారు.

### శివరాంపల్లిలో...

నేషనల్ పోలీస్ అకాడమీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శివరాంపల్లి విద్యుత్ ఫీడర్ పరిధి, హసన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివరాంపల్లి పాత గ్రామం, హసన్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

### శంషాబాద్ లో..

శంషాబాద్ లోని ధర్మగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన ఓల్డ్ పోలీస్ స్టేషన్, ఏకే టౌన్షిప్, బాల యేసు కాలనీ, ఏ వన్ టౌన్ షిప్, వెల్లంకి నగర్, ఆహమ్మద్ నగర్, మార్త, అక్బర్ కాలనీ, బృందావన్ కాలనీ, సిద్ధప్ప రోడ్డు, పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ, చారి నగర్, శాతం రాయి, జెండ ఎక్స్ రోడ్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి : గోవిందు నరేష్ మాదిగ

**రాజేంద్రనగర్, నవంబరు15(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాకుండ మోసం చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ పతనం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేశ్, ఎంఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు హెచ్చరించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమీక్షా సమావేశం శుక్రవారం బుద్వేల్ లోని అరుంధతీ సంక్షేమ సంఘం ఆవరణలో పి.నర్సింహ్మా మాదిగ ఆధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగానే దేశం లో మొట్ట మొదట స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో పూర్తిగా విఫలమయ్యా రన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11.062 టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి కావాలనే ఎస్టీ వర్గీకరణను జాప్యం చేస్తున్నాడన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు పునాదిగా నిలబడిన మాదిగలను దూరం చేసుకుంటే రేవంత్ రెడ్డి

రాజకీయ పతనం కాక తప్పదన్నారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అమలు లోకి తీసుకు రావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయించే పోరాటానికి తప్ప మాదిగలకు మరొక మరో దారి లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా మాలలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. మాదిగలు తమకు రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం ధర్మ పోరాటం చేస్తుంటే మాదిగలకు న్యాయం దక్క కూడదని కుట్రబుద్ధితో మాలలు అధర్మ పోరాటం చేస్తున్నారన్నారు.

అయినా ధర్మం గెలిచి తీరుతుందని, ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని మాదిగలు నమ్ముతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ, ఎంఎస్ పీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎంఎస్ పీ సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ,

క్యాసారం శంకర్ రావు మాదిగ, మెద్చల్ జిల్లా అధ్యకుడు కేశసాగ రాంచందర్ మాదిగ, వికరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, నాయకులు బైరపోగు శివకుమార్ మాదిగ వంగ ప్రణయ్ మాదిగ, మల్లికార్జున మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ, ప్రశాంత్ మాదిగ సిద్దులు మాదిగ, ఎన్ రాంచందర్ మాదిగ, కె.ప్రవీణ్ కుమార్ మాదిగ, భాను మాదిగ, శివాజీ మాదిగ, ప్రవీణ్ మాదిగ లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు నరేష్ మాదిగ

# అత్తాపూర్‌లో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, నవంబరు 15 (నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్‌లో స్థానిక శ్రీ అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు ఎం మల్లికార్జున గౌడ్, ఎం భాస్కర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం ఈ అన్నదాన కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ఆధ్యాత్మికత తో మనశ్శాంతి, సన్మార్గం లభిస్తుందన్నారు. అయ్యప్ప స్వాములకు ఎం మల్లికార్జున గౌడ్, భాస్కర్ గౌడ్ లు అన్నదాన కార్యక్రమం చేపట్టటం అభినందనీయమన్నారు. ఎంతో కఠోర దీక్షతో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజేంద్రనగర్ యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ బి బ్లాక్ ప్రెసిడెంట్ కాలేధ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల సురేష్ రెడ్డి , కావూరి వెంకటేష్, రమాదేవి, గోపి గౌడ్ ,శంకరయ్య గౌడ్, రవీందర్ గౌడ్, అమరేందర్ , మధుబాబు, భీమేష్, లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్‌లో జరిగిన అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన నిర్వాహకులు ఎం భాస్కర్ గౌడ్

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో వెలగని వీధి దీపాలు

**పట్టించుకోని జిహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ విభాగం ఇంజనీరింగ్ అధికారులు**

**వీధి దీపాల నిర్వహణ కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్న జిహెచ్‌ఎంసీ**

**నిర్వాహన ఏజెన్సీకి లక్షల రూపాయలు చెల్లిస్తున్న జిహెచ్‌ఎంసీ**


**రాజేంద్రనగర్, నవంబరు15 (నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్‌లో చాలా బస్తీలలో వీధి దీపాలు వెలుగడం లేదు. ప్రధాన రహదారులలో కూడా అంధకారం నెలకొంది. నెలల తరబడి వీధి దీపాలు వెలుగకపోయినా ఎవరు పట్టించుకోవడం లేదు. రాజేంద్రనగర్ సర్కిల్ లో వీధి దీపాల పర్యవేక్షణ చూసే సురేందర్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుంది. వీధి దీపాల కోసం డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ను కలసి విన్నవించుకున్న ఎలాంటి పనులు జరుగడం లేదు. జోనల్ కమిషనర్ స్పందించి సాయంత్రం వేళలో రాజేంద్రనగర్ సర్కిల్ లోని బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారులలో పర్యటించి ఎక్కడైతే వీధి దీపాలు వెలుగడం లేదో అక్కడ వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని ఆయా కాలనీల అధ్యక్షులు కోరుతున్నారు.

### బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో...

శ్రీ బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో పలు వీధులలో వీధి దీపాలు వెలుగడం లేదని ఆ కాలనీ సం క్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.గోపాల్ రెడ్డి వాపోయారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ కు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. విలక్ట్రికల్ పనులు చూసే సురేందర్ కు విన్నవించుకున్నా నా చేతులో ఏమి లేదు అని సమాదానం ఇస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో వీధి దీపాలు పాడైతే కొత్తవి వేయడానికి ఉండటం లేదని వారు సమాదానం ఇస్తున్నారన్నారు. వీధి దీపాలు వెలుగకపోవడంతో కాలనీలలో పాములు తిరుగుతున్నాయని గుర్తు చేశారు. అధికారులు స్పందించి శ్రీ శివసాయి కాలనీలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని కోరుతున్నారు.

### పీడీపీ చౌరస్తా నుంచి హిమాయత్ సాగర్ వరకు

పీడీపీ చౌరస్తా నుంచి హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డును కలిసి రేడియల్ రోడ్డు –2 లో చాలా లైట్లు వెలుగడం లేదు. దీంతో ప్రధాన రహదారిలో ఉన్న సెంట్రల్ లైట్స్ పనిచేయక అందకారం నెలకొంది. చీకటి గా ఉండటం వల్ల




ఈ రహదారిలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఇక్కడ లైట్లు వెలుగకపోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

### రాజేంద్రనగర్‌లోను వెలగని వీధి దీపాలు :

రాజేంద్రనగర్ బస్తీలో నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో వీధి దీపాలు వెలుగడం లేదని నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశం, ఎస్.వెంకటేశ్ వా పోయారు. బస్తీలలో వెలుగని వీధి దీపాలను మార్చి కొత్తవి ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

### ఆ ఒక్కటి అడగకు : డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్

వీధి దీపాలకోసం మాత్రం అడగకండి. ఇతర ఏ పనులైన చేయవచ్చు కానీ వీధీ దీపాలు మార్చాలని సూచిస్తే కొత్త లైట్లు లేవని సమాధానం వస్తుంది. అదికారులు జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఉండటం వల్ల మా మాట వినడం లేదు. సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేటట్లు చూస్తాను.



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

**అత్తాపూర్ రాంబాగ్‌లో ప్రారంభమైన దంగల్ (కుస్తీ) పోటీలు**



కుస్తీ పోటీలను పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు రాజు పహిల్వాన్, నార గూడెం మల్లారెడ్డిలు

# ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించడానికి కుస్తీ పోటీలు ఎంతో దోహదం: డిసిపి చింతమనేని శ్రీనివాస్

**బుద్వేల్, నవంబరు 15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ మైదానంలో శుక్రవారం సాయంత్రం దంగల్ (కుస్తీ) పోటీలు ప్రారంభమైనాయి. ఈ పోటీలను రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ నిర్వాహకులు గౌరిగె రాజు పహిల్వాన్, నారగూడెం మల్లారెడ్డిలతో కలసి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ... యువత దేహ దారుడ్యాన్ని పెంచుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించడానికి కుస్తీ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. యువత సన్మార్గంలో నడుచుకుంటు సమాజానికి మంచి చేసే వారిగా ఎదగాలన్నారు. సర్దార్ వల్లబాయి పటేల్ కేసరి కుస్తీ పోటీల పేరుతో గత ఆరు సంవత్సరాలుగా గౌరిగె రాజు పహిల్వాన్ కుస్తీ పోటీలను నిర్వహిస్తు వస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కుస్తీ పోటీలకు నగరం నలుమూలల నుంచి స్త్రీ. పురుషులు, యువకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ టి.వెంకట్రామిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్, నాయకులు షాబాద విజయ్ కుమార్. నల్లింగ్ రమేశ్, ఎం.బాలసుబ్రమణ్యం, ఎస్.జయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

**గద్వాల బీజేపీ శ్రేణులకు ఎంపీ డీకే అరుణ పిలుపు**

**గద్వాల డీకే బంగ్లాలో పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం**

**క్రియాశీలక సభ్యులను ఘనంగా సన్మానించిన ఎంపీ డీకే అరుణ**

**గద్వాల ప్రతినిధి, నవంబర్ 15(నమస్తే ఉదయం):** ప్రజా వ్యతిరేక ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం గద్వాలలో పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఆమె ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ సభ్యత్వాలపై వారకి దిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కావాలన్నా, పార్టీలో పదవులు దక్కాలన్నా.. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా డిసెంబర్ 1 నుంచి మండలస్థాయి నుంచి పాద యాత్రలు చేయాలని పిలుపునిచ్చారు.

డిసెంబర్ 1 నుంచి మండల స్థాయి నుంచి బీజేపీ పాదయాత్రలు, ఒకే విడతలో రైతు రుణ మాఫీ కాలేదు, 1500 రైతు బందు ఇవ్వలేవు, వడ్లు కొనకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశ భవిష్యత్ కోసం ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలన్నారు. గద్వాల బీజేపీ శ్రేణులకు ఎంపీ డికె. అరుణ టార్గెట్ ఇచ్చారు.కష్టపడి పనిచేస్తేనే పార్టీలో పదవులు అవకాశాలు దక్కుతాయన్నార. ప్రతి బూత్ లో ఇద్దరు క్రియాశీల సభ్యులు ఉండాలని,ప్రతి క్రియాశీలక సభ్యుడు ఒక్కొక్కరు 100 మందిని చేర్పించాలన్నారు.ప్రతి ఒక్కరిని పార్టీ లో చేర్పించాలన్నారు.పార్టీ కోసం కష్టపడి బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు మంచి అవకాశాలు లభిస్తాయన్నారు.పార్టీ సభ్యత్వల్లో మహిళలను చేర్పించే విధంగా కార్యకర్తలు చొరవ చూపెట్టాలన్నారు. వారం రోజుల్లో 15వేల మందిని చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థులు బలిగేర శివా రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి ,కౌన్సిలర్ త్యాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపూరం రామచంద్ర రెడ్డి ,మధుసూదన్ అయ్య తదితరులు ఉన్నారు..




పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ

# బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దు

**ఇథనాల్ బాధితులకు ఎంపీ డీకె అరుణ భరోసా.**

**గద్వాలలోని ఆమె నివాసంలో ఎంపీ డీకె. అరుణను కలిసినబాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దు ఇథనాల్ భూబాధిత రైతులు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(నమస్తే ఉదయం):** బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. గద్వాలలోని ఆమె నివాసంలో ఎంపీ డీకె. అరుణను కలిసినబాధితులు కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ...అభివృద్ధి పేరుతో తమ భూములు లాక్కోవాలని చూస్తున్నారని అరుణమ్మ ఆరోపించార.రాజోలి (మం) పెద్ద ధన్వాడ, మాన్దొడ్డి, చిన్న తాండ్రపాడు, వేణి సోంపురం, కేశవరం, తుమ్మిల్ల, పచర్ల, చిన్న ధన్వాడ, రాజోలి గ్రామల పరిసరాల్లో ఇథనాల్ పరిశ్రమ నెలకొల్పుతున్నారని ప్రతిపాదలు ఇస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.ఈ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్ సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతుల ఆవేదన చెందుతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లడి ఎంపీ డీకే అరుణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇథనాల్ పరిశ్రమకు కేంద్రమే అనుమతి ఇచ్చిందంటూ వస్తున్న అరోపణలపై ఎంపీ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెట్టకుండానే కేంద్రం అనుమతి ఇస్తదా..? అన్నారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు పెట్టాలని ఎవరూ అనుమతించరన్నారు.– పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలెక్టర్ ను ఎంపీ డీకే అరుణ కోరారు. బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దన్నారు.



ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733